క్లుప్తంగా

నియామకాలు

బి.కొత్తకోట: నేషనల్ హ్యూమన్ రైట్స్ సర్వీస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కవడి రవీంద్ర కమిటీలో పలువురిని నియమిస్తూ ఆదివారం నియామక ఉత్తర్వులను అందించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుంటుపల్లి సిద్దయ్య, ఉపాధ్యక్షులుగా సుపర్ణాచారీ, వి.వెంకటరమణరెడ్డి, ఉలవల రంగారెడ్డి, యం.వెంకటరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా షేక్ నగీనా బేగం, ఉమ్మడిచిత్తూరుజిల్లా అధ్యక్షుడిగా కే.శివకుమార్, ఉపాధ్యక్షులుగా సి.గణేష్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షునిగా షేక్ అర్బాస్‌లను నియమించారు.

మల్లయ్యకొండకు ప్రత్యేక బస్సులు

మదనపల్లె సిటీ: తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్యకొండకు సోమవారం ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్టు ఆర్టీసీ-1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. ఉదయం 5.30 గంటలకు, 6.30 గంటలకు మదనపల్లె డిపో నుంచి బయలుదేరి మల్లయ్య కొండకు చేరుతుందన్నారు. తంబళ్లపల్లె రాగిమాను సర్కిల్ నుంచి మల్లయ్యకొండకు సాయంత్రం వరకు షటిల్ సర్వీసు నడుస్తుందన్నారు. భక్తులకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరారు.

కరాటేలో ప్రతిభ

పీలేరురూరల్ : కరాటే బెల్ట్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన ఎనిమిది మంది విద్యార్థులు ఎల్లో బెల్ట్ సాధించినట్లు జేకేడీ కుంగ్ ఫూ సెంటర్ నిర్వాహకులు, కరాటే మాస్టర్ దామోదర్ తెలిపారు. ఆదివారం స్థానిక కరాటే శిక్షణ కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో మొత్తం పది మంది పాల్గొనగా, ఎనిమిది ఎల్లోబెల్ట్ సాధించినట్లు తెలిపారు. వేదశ్రీ అనే విద్యార్థిని ప్రథమ బహుమతి పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీ అబ్దుల్‌ఖాదర్, న్యాయ నిర్ణేతలు అష్పాద్ ఖాన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో తాగునీటి బోరు

కేవీపల్లె : మండలంలోని నక్కలదిన్నెవడ్డిపల్లెలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి నిధులతో తాగునీటి బోరు డ్రిల్లింగ్ చేశారు. కేవీపల్లె పంచాయతీ నక్కలదిన్నెవడ్డిపల్లెలో తాగునీటి సమస్యపై స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు మల్లు శ్రీనివాసులురెడ్డి ఎంపీకి విన్నవించి బోరు, పైప్‌లైన్‌కు నిధులు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన ఎంపీ బోరు డ్రిల్లింగ్‌కు రూ. 1.80 లక్షలు, మోటారు పైపులైనుకు రూ. 4.90 లక్షలు మంజూరు చేశారు. దీంతో ఆదివారం కేవీపల్లె సర్పంచ్ నాగలక్ష్మీ ఆధ్వర్యంలో బోరు డ్రిల్లింగ్ చేపించారు. బోరులో నీరు సంవృద్ధిగా పడడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీ మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

వేధింపులకు పరాకాష్ట



నిరసన వ్యక్తం చేస్తున్న యువజన కార్యకర్తలు

మదనపల్లె: ఎంపీ మిథున్‌రెడ్డి అప్రజాస్వామిక అరెస్ట్ కూటమి ప్రభుత్వ వేధింపులకు పరాకాష్ట అని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మదనపల్లె నియోజకవర్గ అధ్యక్షులు హర్షవర్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిథున్‌రెడ్డికి మద్దతుగా నినాదాలు చేస్తూ అరెస్ట్ అక్రమమని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం అక్రమ కేసులతో వేధింపులకు పాల్పడుతోందన్నారు. కార్యక్రమంలో నరీబాబయ్, అశోక్, మహేష్, పూర్ణ, రాజు పాల్గొన్నారు.

ఎల్లమ్మకు బోనాలు, పొంగళ్లు

పీలేరు : పట్టణంలోని మోడల్ కాలనీలో గ్రామ దేవత ఎల్లమ్మ తిరునాలలో భాగంగా రెండో రోజు అమ్మవారికి భక్తులు బోనాలు, పొంగళ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున బోణాలుఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో ధర్మకర్త దేవిరెడ్డి వెంకటరమణారెడ్డి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



బురకాయలకోట జెడ్పీ హైస్కూల్లో గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

ములకలచెరువు: మండలంలోని బురకాయలకోట జెడ్పీహైస్కూల్‌లో 1987 – 88 సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం సందడి చేశారు. కార్యక్రమంలో అప్పటి గురువులతో పాటు అప్పటి విద్యార్థులు పాల్గొన్నారు. మొదటగా అప్పటి విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. గురువులు సులోచనమ్మ, వెంకట్రామరాజులను సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. పూర్వ విద్యార్థులు అప్పిరెడ్డి, శివారెడ్డి, బాబ్‌జాన్, మస్తాన్, శ్రీనివాసులు, భాగ్య, సరళ, ప్రభావతి పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం

- రెడ్‌బుక్‌తో వైఎస్సార్ సీపీని భయపెట్టలేరు
- తప్పుడు కేసులు ఎదుర్కొనేందుకు వైఎస్సార్ సీపీ సిద్ధం
- ప్రజా పరిపాలన గాలికి వదిలేసి అక్రమకేసులతో రాక్షస ఆనందం







మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి, మనూజారెడ్డి తదితరులు, వాల్మీకిపురంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, నిమ్మనపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకుల నిరసన

మదనపల్లె రూరల్ : రెడ్‌బుక్ రాజ్యాంగంతో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టాలని చూస్తే, భవిష్యత్తులో కూటమినాయకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ లోక్‌సభాపక్షనేత, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్‌ను నిరసిస్తూ మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి మాట్లాడుతూ...అక్రమ అరెస్ట్‌లతో వైఎస్సార్ సీపీని అణచివేయలేరన్నారు. ఇలాంటి చర్యలు వైఎస్సార్ సీపీ కార్యకర్తల్లో ప్రతీకారం, కోపం, పట్టుదలను మరింత పెంచి, కసితో ప్రభుత్వ కుట్రలను ఎదుర్కొనేలా చేస్తాయన్నారు. నిజంగా మద్యం స్కామ్ జరిగి ఉంటే అరెస్ట్ చేయవచ్చు. కానీ మద్యం కేసులో మొదట్లో ఆరువేల కోట్లు, తర్వాత ఐదు, నాలుగు, మూడువేలు అంటూ చివరకు చార్జ్‌షీట్‌కు వచ్చేసరికి 62 కోట్లు అంటూ పేర్కొనడం చూస్తుంటే..కొండను తవ్వి ఎలుకను పట్టలేదనిపిస్తోందన్నారు. అసలు మద్యం కేసులో మిథున్‌రెడ్డికి ఏం సంబంధం..? రాష్ట్రప్రభుత్వ నిర్ణయాలకు ఆయనకు ఏం బాధ్యత ఉంటుంది. ప్రభుత్వ పాలసీల్లో ఆయనకు సంబంధం ఉంటుందా..? ఇవేవి ఆలోచించకుండా కేవలం కక్షపూరితంగా, రాజకీయంగా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక తప్పుడు కేసులతో వారిని నిలువరించాలని చూస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి పోరాటాలు, ఉద్యమాలు, నిరసనల ద్వారా ఎంపీ మిథున్‌రెడ్డిపై కూటమిప్రభుత్వ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళతామన్నారు. ప్రజాపరిపాలన గాలికి వదిలేసి, కేవలం రాజకీయ వేధింపులతో అక్రమ అరెస్ట్‌లు చేస్తూ కూటమినాయకులు రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, మండల కన్వీనర్ దండు కరుణాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, వైస్ ఎంపీపీ డిష్‌రమణ, నందినితాజ్, వీఎస్.రెడ్డి, గుండ్లూరురఫీ, లియాఖత్‌అలీ, సర్పంచ్ బోర్‌వెల్ మహేష్, శీలంరమేష్, కౌన్సిలర్లు బాలగంగాధర్‌రెడ్డి, సుగుణ, అంజనేయులు, రేణుక, చరణ్, అంబేద్కర్ చంద్రశేఖర్, కోటూరి ఈశ్వర్, సురేంద్ర, మస్తాన్‌రెడ్డి, పోతబోలు నాగరాజ, డి.మహేష్, మునిశేఖర్, ఆవుల మల్లికార్జున, మధు, హరికృష్ణనాయక్, ఆర్టీఏ నూర్, బీరంగిరేవతి, అపర్ణ, రోలింగ్‌మల్లిక, శారదారెడ్డి, నూర్‌మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అధికారమిచ్చింది అక్రమ అరెస్టులకేనా?

కలికిరి(వాల్మీకిపురం): ప్రజలు అధికారం ఇచ్చింది అక్రమ అరెస్టుకేనా అని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం వాల్మీకిపురంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విలేకరుల సమావేశంలో మాట్లావదారు. అక్రమ అరెస్టులకు తెరలేపిన కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లే కాలం దగ్గరపడుతోందన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని గాలికి వదిలేసి మూడు పోలీస్ స్టేషన్‌లు ఆరు కేసులు అన్న చందంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తుండటం కనపడుతోందన్నారు.

పెద్దిరెడ్డి కుటుంబపై వేధింపులు.. డొల్ల కేసులు

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి వేధింపులు మొదలు పెట్టిందని, రాజకీయంగా పెద్దిరెడ్డి కుటుంబ ఎదుగుదలను ఓర్వలేకనే ఈ విధంగా విధింపులు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిపై డొల్ల కేసు నమోదు చేసి అరెస్టు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నీళ్ల భాస్కర్, అబ్దుల్ కలీం, కన్వీనర్ పులి శివకుమార్‌రెడ్డి, కేశవరెడ్డి, శ్రీధర్ రాయల్, ఇబ్రహీం, ఆనంద, మస్తాన్, సైపుల్లా, విశ్వనాథ్, చలపతి, రఘు, షాహెద్, షమి, బబ్లు, రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలి

నిమ్మనపల్లె : అధికార కూటమి పార్టీల నాయకులకు దమ్ముంటే పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోవాలని, ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి కూటమి ప్రభుత్వం తమ చేతగానితనాన్ని చాటుకుందని వైఎస్ఆర్సీపీ నిమ్మనపల్లె మండల అధ్యక్షులు కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సీనియర్ నాయకులు గారబురుజు రమణారెడ్డి, పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ ఆర్.బి.కె చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నిమ్మనపల్లెలో నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో కలిసి, ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తూ, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మిథున్‌రెడ్డి క్షేమాన్ని కాంక్షిస్తూ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, వైయస్సార్సీపి నాయకులను జైలుకు పంపడమే పనిగా పెట్టుకుందన్నారు. లిక్కర్ స్కాం తప్పుడు కేసు నుంచి ఎంపీ మిథున్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మహాదేవరెడ్డి, చెంద్రాయుడు, నాయకులు రామ్మోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గార బురుజు శ్రీనివాసులు రెడ్డి, ఉదయ శేఖర్ రెడ్డి, రెడ్డి భాస్కర్, రామారావు, గోపాలకష్ణ, చింతల వారిపల్లి రవి, శంకర, యోగానంద రెడ్డి, గంగాధర, రాజన్న, సుధాకర, రవితేజ పాల్గొన్నారు.

రెడ్‌బుక్ పాలన ఎంతోకాలం సాగదు

కలకడ : రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన ఎంతో కాలం సాగదని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం కలకడలో కన్వీనర్ కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అక్రమమన్నారు. మహిళలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడులు చేయడం, కేసులు పెట్టించడం రోజువారి జరుగుతున్న కార్యక్రమంలో కూటమి ప్రభుత్వానికి భాగమైందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఇంటలెక్చువల్ వింగ్ అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి షావత్‌అలిఖాన్, కుమార్‌రెడ్డి, జిలానీబాష, జమ్రుద్ బాష, జాఫర్‌వలి, నటరాజ్, సయ్యద్‌సాబ్‌వల్లి, సద్దాంహుస్సేన్, నరసింహులు పాల్గొన్నారు.

అక్రమ కేసులతో భయపెట్టలేరు

గుర్రంకొండ: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికమని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ముక్తియార్ అన్నారు. ఆదివారం గుర్రంకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించి ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని, ఇందులో భాగంగానే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఇలాంటి కేసులు కోర్టులోనిలబడవన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ నక్కాచంద్రశేఖర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, మాజీ జెడ్పీటీసీ రెడ్డిరాజా, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు జయచంద్రారెడ్డి, సర్పంచ్‌లు మస్తాన్‌రెడ్డి, చింతిర్ల నాగేంద్ర, ఎంపీటీసీ రాజగోపాల్, హౌస్‌ఫెడ్ కార్యదర్శి గయాజ్ అహ్మద్, సింగిల్‌విండో మాజీ డెరెక్టర్ రెడ్డికుమార్, నాయకులు శివశంకర్, జయేంద్ర, సాంబశివారెడ్డి, వార్డు సభ్యులు అన్వర్, రాజు, ఇంతియాజ్ పాల్గొన్నారు.

ఎంపి మిథున్ రెడ్డి అరెస్టు దారుణం

రామసముద్రం: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమని మండల వైఎస్ఆర్సిపి నాయకులు మండిపడ్డారు. ఆదివారం రామసముద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మద్యం కేసులో ఎలాంటి సంబంధం లేకపోయినా వైఎస్ఆర్సిపి పార్టీకి అండదండగా ఉంటున్నాడని కక్ష్య పూరితంగా ఎంపీ మిథున్ రెడ్డిని కూటమి ప్రభుత్వం అరెస్టు చేయించిందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కేశవరెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ కార్యదర్శి గెవన్న, జిల్లా ఉపాధ్యక్షుడు, జడ్పిటిసి రామచంద్రారెడ్డి, ఎంపీపీ కుసుమకుమారి, యువత అధ్యక్షుడు బాలాజీ నాయకులు దొడ్డిపల్లి ఆనంద, ఉదయ శంకర్ రెడ్డి, ప్రకాష్, రమణప్ప, వేణుగోపాల్ రెడ్డి, రాధారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, భాస్కర, శివ, నారాయణ స్వామి,.శంకర తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టుపై నిరసన గళం

కలికిరి: ఎంపీ పీవీ మిథున్ రెడ్డి అరెస్టుతో మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలు తెలియచేశారు. ఈ సందర్భంగా కలికిరిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబంపై రాజకీయ కక్షతోనే ఎంపీ మిథున్ రెడ్డిపై జరగని లిక్కర్ స్కామ్ కేసు పెట్టి అరెస్టు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులను కలిసి కట్టుగా ఎదుర్కొంటామని ధీమా వ్యక్తం చేశారు. అరెస్టైన ఎంపీ మిథున్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని, అంతవరకు తామంతా పెద్దిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మైనార్టీ కమిషన్ మాజీ చైర్మెన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, మండల పార్టీ కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, నాయకులు రత్నశేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎస్టీడి హరి, ఎంఐ హనీఫ్, రియాజ్ అహ్మద్, శివాజీ, రిజ్వానుల్లా, ఇస్తియాక్ అహ్మద్, రఘు, ధనుంజయ, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఖాదర్‌బాషా, భాను, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టు సిగ్గుచేటు

తంబళ్లపల్లె: ఓటమి ఎరుగని అవినీతిమచ్చలేని నాయకుడు,పార్లమెంటు మాజీ ప్యానల్ స్పీకర్ రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని వైఎస్సార్‌సీపీ నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. లిక్కర్‌స్కామ్ పేరుతో ఎలాంటి సంబంధం లేకపోయినా కక్షపూరిత రాజకీయాల కోసం మిథున్‌రెడ్డిని అరెస్టు చేయడం సబబుకాదన్నారు.కక్షకట్టి వైఎస్సార్‌సీపీ నాయకులను భయపెట్టేందుకు కూటమి ప్రభుత్వం అరాచకపు పాలన సాగిస్తోందన్నారు.





గుర్రంకొండ : మాట్లాడుతున్న మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ముక్తియార్ , రామసముద్రం: మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కక్ష సాధింపు రాజకీయాలు తారా స్థాయికి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

ములకలచెరువు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్ష సాధింపు రాజకీయాలు తారా స్థాయికి చేరాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాధవరెడ్డి, ఎంపీపీ సాయిలీలా, జెడ్పీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు ప్రశ్నిస్తుండడంతోనే కీలక నేతలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారన్నారు. లిక్కర్ స్కాం పేరుతో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అరెస్టు చేయడం హేమమైయ చర్య అన్నారు. చంద్రబాబు పాపం పండే రోజు వస్తుందని... మూల్యం చెల్లించుకోవాల్సి వుంటుందని వారు కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. కార్యక్రమంలో సర్పంచులు రహమత్‌బీ, విష్ణు, రాంబాబునాయుడు, వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీలి లక్ష్మీదేవి, ఆయిషా, మహేశ్వరి, సుధాకర్‌నాయుడు, నాయకులు సుదర్శన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, కుల్దీప్‌రెడ్డి, రెడ్డిశేఖర్, అన్సర్‌బాషా, చాంద్‌బాషా, కిషోర్, విశ్వనాథ్, మల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వైభవంగా ఆడికృత్తిక మహోత్సవం

కలికిరి(వాల్మీకిపురం): వాల్మీకిపురం పడమర పాలిమేర ధర్మపథంలో ఆదివారం ఆడికృత్తిక మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా తిరునారాయణ ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, అర్యకులు భాసికాచార్యులు, అభిరాంస్వామి, గోకుల్ స్వాములు సుబ్రమణ్యస్వామికి సుప్రభాత సేవ, ప్రథమ, ద్వితీయ, తృతీయ జలాభిషేకాలు, క్షీరాభిషేకం, కుంకుమ, గంధాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు సర్వదర్శనం ఏర్పాటు చేశారు. పట్టణంతో పాటు పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించారు. ఆలయ ట్రస్టు సభ్యులు బి.మురళీమోహన్, పద్మ, వసంతమ్మ, అరుణ, వెంకటేష్‌బాబు, కమల, శశికళ, ఎస్‌టీఓ చలపతి, శంకర, రవి, వంశీ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు విస్తృతం చేస్తాం

మదనపల్లె సిటీ: లయన్స్‌క్లబ్ సేవలు విస్తృతం చేస్తామని లయన్స్‌క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ జి.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక శ్రీదేవి గార్డన్స్‌లో లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్ష, కమిటీ ప్రమాణస్వీకారం చేశారు. నూతన కమిటీ మరింత బాధ్యతగా పని చేయాలని సూచించారు.నూతన అధ్యక్షునిగా మార్పురి వరుణ్ నియమించారు. కార్యక్రమంలో లయన్స్ ఎంజెఎఫ్ గౌతమ్‌రెడ్డి, కంటి ఆస్పత్రి చైర్మన్ భాస్కర్‌నాయుడు, జ్ఞానాంబిక కాలేజీ కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్, శశిధర్ నాయుడు, నాగార్జునబాబు, దేవేంద్ర, ద్వారకననాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాక్షస పాలనకు పతనం తప్పదు

బి.కొత్తకోట: రెడ్‌బుక్ రాజ్యాంగం, చంద్రబాబు కుటిల, కక్షపూరిత రాజకీయాలతో నడుస్తున్న కూటమి ప్రభుత్వానికి పతనం తప్పదని ఏపీటీడీసీ మాజీ డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ నాయకులు మిట్టపల్లె భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం దిగజార్చే విధంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలపై వరుసగా అక్రమ కేసులతో వేధిస్తూ జైళ్లకు పంపుతోందన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్ కక్షసాధింపులో భాగమేనని అన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన



నల్ల బ్యాడ్జీలతో నాయకుల నిరసన

పెద్దతిప్పసముద్రం: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగులను బెదిరించడం, బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తెర లేపడం, ఎలాంటి ఆధారాలేకున్నా తప్పుడు స్టేట్‌మెంట్లు సృష్టించడం, అక్రమంగా కేసుల్లో ఇరికించి అరెస్టు చేయించడం, కుట్ర రాజకీయాలు చేయడం చంద్రబాబుకు వెన్నతో బెట్టిన విద్యగా వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

చంద్రబాబు మోసాలపై ఇంటింటికి ఉద్యమంలా ప్రచారం









బి.కొత్తకోట: మాట్లాడుతున్న ప్రదీప్‌రెడ్డి, పెద్దమండ్యం: పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు, ములకలరెరువు: క్యూ ఆర్ కోడ్‌ను విడుదల చేస్తున్న నాయకులు, పెద్దతిప్పసముద్రంలో నిరసన

బి.కొత్తకోట: అధికారం కోసం ఎన్నికల్లో హామీలిచ్చి మోసం చేసిన చంద్రబాబు మోసాలపై ఇంటింటికి వెళ్లి ఉద్యమంగా ప్రచారం నిర్వహిద్దామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నాగన్నగారి ప్రదీప్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కాండ్లమడుగులో ఆయన అధ్యక్షతన మండలస్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎన్ని హామీలు ఇచ్చారు, ఎన్ని నెరవేర్చారు, హామీలను విస్మరించి ప్రజలను మోసం చేయడంపై పార్టీ శ్రేణులు ఉత్సాహంగా బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు, సర్పంచు సాంబశివ, జెడ్పీటీసీ రామచంద్ర, వైస్‌ఎంపీపీ ఖాదర్‌వలీ, సర్పంచులు భీమిగాని నాగిరెడ్డి, గిరిజ రఘునాధరెడ్డి, రవికుమార్‌రెడ్డి, రుక్మిణీ, జయరామిరెడ్డి, పుష్పలత, ఉమామహేశ్వరీ, ప్రమీల, అదెన్న, ఎంపీటీసీలు రామసుబ్బారెడ్డి, విమలమ్మ, రమాదేవి, ఈశ్వరమ్మ, సుబ్బయ్య, నియోజకవర్గ బూత్ కన్వీనర్ రెడ్డిహరి, ఫయాజ్, చిన్నికృష్ణ, యర్రమద్దు బయ్యారెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టడమే చంద్రబాబు నైజం

పెద్దమండ్యం: ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టడమే సీఎం చంద్రబాబు నైజమని ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అన్నారు. మండలంలోని కలిచెర్ల ఎస్‌విఎస్ కళ్యాణ మండపంలో ఆదివారం బాబుష్యూరిటీ-మోసం గ్యారంటీపై విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబు ష్యూరిటీ పేరుతో ప్రతి ఇంటికి బాండ్లు పంపిణీ చేసి ప్రజలను నట్టేట ముంచారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పీరమ్మ, మాజీ జడ్పీటీసీ గుర్రం రమేష్, మాజీ ఎంపీపీ పి. ప్రసాద్ రెడ్డి, ముసలికుంట సుబ్బారెడ్డి, రషీదాబాను, సర్పంచ్‌లు జింకా విశ్వనాథ, సోదనపల్లె బాషా, మొలకబయ్యారెడ్డి, కంటి విశ్వనాధరెడ్డి, సుధాకరనాయుడు, ఎంపీటీసీలు మంచూరి జయరాం, బోడెం రవితేజ, మండల కన్వీనర్ కన్నపు పెద్దరెడ్డెప్పరెడ్డి, మాజీ మండల కన్వీనర్ మొఘల్ చాంద్‌భాషా, జిల్లా యాక్టివిటీ కార్యదర్శి ఖైన మధూకరరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కోసూరి రామక్రిష్ణ, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నమ్మించి మోసం చేయడమే బాబు నైజం

ములకలచెరువు: ఎన్నికల ముందు ఆచరణకు సాధ్యం కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుస నైజమని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారింటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా హామీలు అమలు చేయకుండా ప్రజలకు మోసం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయిలీలా, కన్వీనర్ మాధవరెడ్డి, జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు రహమత్‌బీ, విష్ణు, రాంబాబునాయుడు, వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీలి లక్ష్మీదేవి, ఆయిషా, మహేశ్వరి, సుధాకర్ నాయుడు, నాయకులు సుదర్శన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, కుల్దీప్‌రెడ్డి, రెడ్డిశేఖర్, అన్సర్‌బాషా, చాంద్‌బాషా, కిషోర్, విశ్వనాథ్, మల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆచరణ సాధ్యం కాని హామీలు

పెద్దతిప్పసముద్రం: అధికార దాహంతో చంద్రబాబు ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశాడని, సూపర్ సిక్స్ పథకాలకు పంగనామం పెట్టి నిండా మోసం చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందని వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం మండల కేంద్రంలో సమావేశమయ్యారు. కక్షపూరితంగా అక్రమ కేసులు, వైఎస్సార్‌సీపీ సానుభూతి పరులను భయభ్రాంతులకు గురి చేయడం, డైవర్షన్ రాజకీయాలు చేసి సంతృప్తి పొందడం చంద్రబాబు నైజమని అభివర్ణించారు. కార్యక్రమంలో నాయకులు మహమూద్, ఉంగరాల శివన్న, కొట్టి మల్లికార్జున, డ్రిప్ రమణ, పట్టెరిక శంకర్, ఖాదర్ వలి, హరిప్రసాద్, బసిరెడ్డి, కేవీ రమణ, సీవీ రమణ, కార్యం చంద్రశేఖర్, సుబ్బిరెడ్డి, రహ్మతుల్లా,మునిరెడ్డి,నాగార్జునరెడ్డి, రవి, మధూకర్‌రెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, పూల గిరీష్, నారాయణ,ఆర్‌పీ క్రిష్టారెడ్డి, వెంకటరెడ్డి, భాస్కర్‌నాయుడు, ఉత్తన్న, ఓబులేసు, సాదిక్, మహబూబ్‌బాషా, రమణారెడ్డి, రాజశేఖర్, మేకల చంద్ర, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.



కురబలకోట: బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో నాయకులు

బాబూ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కురబలకోట: అధికారం కోసం ఆరు హామీలు..140కి పైగా వాగ్దానాలతో చంద్రబాబు ప్రజల్ని మోసం చేశారని వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ భూదేవి, ఫిరోజ్‌ఖాన్, ఆర్సీ ఈశ్వర్ రెడ్డి, కోళ్ల వాసుదేవరెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, రెడ్డికుమారి, ఎస్. ర మాదేవి, బండపల్లె కృష్ణారెడ్డి విమర్శించారు. ఆదివారం ముదివేడు కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాధరెడ్డి ఆదేశాలతో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి పాలనలో తప్పులు జరుగుతున్నా హామీలు అమలు జరగకున్నా జనసేనాని పవన్ కళ్యాన్ ఎందుకు ప్రశ్నించడంలేదన్నారు. కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జగన్ చేసిన మేలును బాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎన్‌వీఆర్,నౌషాద్, మధుసూధన్‌రెడ్డి, అరుణమ్మ, అంజాద్ ఖాన్, పతిరెడ్డి,సోమిరెడ్డి, ఈశ్వర్, పద్మజారెడ్డి, కరీముల్లా, గోపి, రాజశేఖర్, వసంత రెడ్డి, ఆనందరెడ్డి, శీనా, ఎం. ప్రభాకర్‌రెడ్డి, విశ్వేశ్వర రెడ్డి, ముద్ర దామోదర్ రెడ్డి, ముదివేడు షంషీర్, చంద్ర, శెట్టి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నమ్మించి మోసగించడం చంద్రబాబు నైజం

తంబళ్లపల్లె: ఎన్నికలప్పుడు అలివికాని హామీలతో ప్రజలను నమ్మించి అధికారం చేజిక్కించిన వెంటనే హామీలను గాలికి వదిలి ప్రజలను మోసగించడం చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక ఎస్‌ఎల్‌వి కళ్యాణమండపంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్ ఆధ్వర్యంలో జరిగింది. నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అక్రమకేసులు, అరచకాలతో దుష్టపాలన సాగిస్తుందన్నారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి,, నాయకులు సురేంద్రనాథ్, శ్రీనివాసులు, జమాల్‌బాషా, కోటిరెడ్డి, కరీమ్, భాస్కర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, తాళ్ల చంద్రశేఖర్, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మానవతా విలువలు నేర్పించాలి

–మదకశిర మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మదనపల్లె సిటీ: విద్యార్థులకు మానవతా విలువలు నేర్పించాలని మదకశిర మాజీ ఎమ్మెల్యే వై.టి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బికెపల్లిలో ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షరధాత్రి ఉచిత స్టడీ సెంటర్లను ప్రారంభించారు. పిల్లలు ఉచిత స్టడీ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మురికివాడల్లో ఇలాంటి సెంటర్లు ఏర్పాటు చేయడంపై నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ధాత్రి ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ స్వాతి, సుజాత, సౌమ్య, వెలుగు ఉదయమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోళ్లబైలులో అక్రమ నిర్మాణాల తొలగింపు

మదనపల్లె రూరల్ : మండలంలోని కోళ్లబైలు పంచాయతీ కాట్లాటపల్లె రోడ్డు బాబూకాలనీ సమీపంలో ప్రభుత్వస్థలాల్లో అక్రమంగా నిర్మించిన పునాదులను ఆదివారం రెవెన్యూ అధికారులు జేసీబీతో తొలగించారు. బాబూకాలనీ సమీపంలోని ప్రభుత్వస్థలాల్లో జోరుగా అక్రమనిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో తహసీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి స్పందించారు. అక్రమ నిర్మాణాలు తొలగించాల్సిందిగా ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం, వీఆర్వో సౌజన్యలను ఆదేశించారు.